ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

జిల్లా మేనేజర్ వారి కార్యాలయము

కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం, పౌరసరఫరాల భవనము, కాకినాడ.

**టెండరు ప్రకటన**

రిఫ్. నెం.పి.డి.ఎస్/ రవాణా II/ 2021 -23 తేది. .08.2021

తూర్పుగోదావరి జిల్లాలోని పౌరసరఫరాల సంస్థ మండల స్థాయి అనుబంధ గోదాముల/ బఫర్ గోదాములు జతపరిచిన మండలములలో గల అన్ని చౌకధరల దుకాణములకు ప్రభుత్వ హాస్టల్స్ కు నిత్యావసర సరుకులను డోర్ డెలివరీ చేయునిమిత్తము అనగా రెండవ దశ రవాణా కాంట్రాక్టర్లను 2021-2023 సంవత్సరమునకు సంబంధించి, 31.03.2023 వరకు గొల్లప్రోలు, బిక్కవోలు, దివిలి, తుని గోదాములకు నియమించుటకు టెండర్లు కోరబడు చున్నవి. జిల్లామేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కాకినాడ వారి పేరున రూ.5000/- డి డి అదనము గా జి ఎస్ టి @ 12%)చెల్లించి టెండరు ప్రక్రియ వివరములు మరియు విది విధానములు టెండరు ఫారము తో పాటు ది 14. 09.2021 నుండి కార్యాలయ పనిదినముల యందు పొందవచ్చును.

| వరుస సంఖ్య | మండల స్థాయి గోదాము | సుమారు రవాణా చేయు సరుకు (క్వింటాళ్లలో) | జతపరచిన మండలములు |
|---|---|---|---|
| 1 | గొల్లప్రోలు | 7120.28 | గొల్లప్రోలు , శంఖవరం |
| 2 | బిక్కవోలు | 10529.70 | బిక్కవోలు, అనపర్తి, రాయవరం |
| 3 | దివిలి | 23244.15 | సామర్లకోట , పెద్దాపురం, కిర్లంపూడి, ప్రత్తిపాడు |
| 4 | తుని | 17457.37 | తొండంగి, కోటనందూరు, రౌతులపూడి, తుని |

టెండరులో పాల్గొను టెండరుదార్లకు కనీసము రెండు మండలాలు కలిగిన మండల స్థాయి గోదాముల నుండి రవాణా చేయుటకు 30 టన్నుల సామర్ధ్యము గల 3 స్వంత వాహనములు కలిగి యుండవలెను మరియు 3 లేదా అంతకంటే ఎక్కువ మండలాలు కలిగిన మండలాలు కలిగిన మండల స్థాయి గోదాముల నుండి రవాణా చేయుటకు 30 టన్నుల సామర్ధ్యము గల 3 స్వంత వాహనములు కలిగియుండి 30 టన్నుల సామర్ధ్యము గల 3 అద్దె వాహనము అదనముగా కలిగి యుండవలెను.

రెండవ దశ రవాణా కాంట్రాక్టర్లు అందరు విధిగా తమ వాహనములకు అమర్చిన GPS యంత్రమునకు గాను ప్రతి వాహనమునకు నెలకు రూ II 599/- అద్దెను స్టేజి II రవాణా బిల్లు నుండి మినహాయించబడును మరియు GPS యంత్రము పోగొట్టుకున్న లేదా ఉద్దేశ్య పూర్వకముగా తొలగించిన ప్రతి యంత్రమునకు రూ॥ 6,800/- విధిగా వసూలు చేయబడును మరియు సదరు GPS యంత్రములు పనికిరాకుండా చేసిన యెడల సివిల్ / క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

ఆసక్తిగల వ్యక్తులు దరఖాస్తు ధర (తిరిగి చెల్లింపబడని) రూ. 5000/- (అక్షరముల ఐదు వేల రూపాయలు మాత్రమే అదనము గా జి ఎస్ టి @ 12%) డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరున చెల్లించి ది.06. 09.2021 తేదీ నుండి ది.14. 09.2021 సాయంత్రము 5.00 గం. వరకు కార్యాలయమునందు టెండరు ఫారం మరియు నియమ నిబంధనలు పొందవచ్చు. మరియు టెండరు ఫారము పొందుటకు 3 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు విధిగా జతపర్చవలెను.

ధరావతు సొమ్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో కాకినాడలో చెల్లు బాటు అగునట్లు గా తీసుకొని టెండరు ఫారముతో పాటు జతపర్చవలెను. టెండరు విజేతదారులు ఈ క్రింది తెలిపిన ప్రకారము సెక్యూరిటీ డిపాజిట్ జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారికి అగ్రిమెంట్ తో పాటు చెల్లించవలసి యుండును.

| మండలస్థాయి గోదాము నిత్యావసర నగదు ధరావత్తు | నగదు ధరావతు రూ. లలో | సెక్యూరిటీ డిపాజిట్ రూ. లలో |
|---|---|---|
| 500 మెట్రిక్ టన్నుల వరకు | 50,000/- | 3,25,000/- |
| 501 మెట్రిక్ టన్నుల నుండి 800 మెట్రిక్ టన్నుల వరకు | 75,000/- | 4,00,000/- |
| 800 మెట్రిక్ టన్నుల పైబడి | 1,00,000/- | 6,00,000/- |

**టెండరు షెడ్యూలు**

| | | |
|---|---|---|
| 1 | టెండరు ఫారము అమ్మకము చివరి తేదీ, సమయము | -ది. 14.09.2021 సాయంత్రము గం. 5.00 వరకు. |
| 2 | టెండరు ఫారము దాఖలు చేయుటకు చివరి తేదీ, సమయము | -ది. 15.09.2021 సాయంత్రము గం. 5.00 వరకు |
| 3 | టెండర్లు తెరచు తేదీ, సమయము | ది. 17 .09.2021 ఉదయం గం.10.30 వరకు |

వివరములకు మరియు టెండరు షెడ్యూలుకు జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ, కాకినాడ వారిని సంప్రదించవలెను.

7/15

జాయింట్ కలెక్టర్ మరియు
వృత్తిరీత్యా కార్య నిర్వహణ సంచాలకులు
రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, కాకినాడ.